**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**శ్రీయుత నారా చంద్రబాబు నాయుడు గారికి,** **తేదీ : జనవరి 9, 2016**

గౌరవ ముఖ్యమంత్రి, **విజయవాడ**

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. – **ఆర్.లక్ష్మయ్య,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం: తితిదే అనుబంధ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ...**

తిరుమల – తిరుపతి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న అన్నమాచార్య ప్రాజెక్టులో 450 మంది కళాకారులు రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్నారు. వీరిలో 21 సంవత్సరాల అనుభవమున్న సీనియర్ కళాకారులు కూడా ఉన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలు తిరిగి టిటిడి అప్పజెప్పిన ధార్మిక ప్రచార కార్యక్రమాలను జయప్రదంగా నిర్వహిస్తున్నారు. వీరి సమస్యల పరిష్కారానికి గత 6 రోజులుగా తిరుపతిలో సంకీర్తనార్చన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పూర్తిగా ప్రాజెక్టును నమ్ముకుని జీవిస్తున్న ఈ కళాకారులకు చట్టబద్ద సౌకర్యాలు ఏవీ కల్పించడం లేదు. ఆఖరుకు గుర్తింపు కార్డులకు కూడా వీరు నోచుకోలేదంటే పరిస్థితి ఏమిటో అర్ధమవుతుంది.

నెలవారీ ఇచ్చే వేతనాలు రెండు, మూడు నెలలకోసారి ఇస్తున్నారు. చట్టబద్ధ సౌకర్యాలు అమలు కావటం లేదు. ఏళ్ళ తరబడి టిటిడిని నమ్ముకుని శ్రమిస్తున్న కళాకారులకు వేతనాలు పెంచాలని, వీరి సర్వీసులను రెగ్యులర్ చేయాలని కోరుతున్నాను.

మహిళా కళాకారులను దూరప్రాంతాలకు రోజులు తరబడి పంపటం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మహిళలకు దూరప్రాంతాల నుంచి మినహాయించాలి. వృద్ధులు, అనారోగ్య పీడితుల పట్ల సానుభూతితో వ్యవహరించాలి.

వీరికి తిరుమల స్వామి వారి దర్శనం, లడ్డూ ప్రసాదాలు, స్విమ్స్ ఆసుపత్రిలో ఉచిత వైద్యం. (ఇఎస్ఐ, పి.ఎఫ్ వంటి సౌకర్యాలు కూడా లేనందున) కల్పించాలి. పేద కళాకారులైనందున ఉచితంగా ఇంటి స్థలాలను ఇప్పించాలని కోరుతున్నాను.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**

రాష్ట్ర కార్యదర్శి